శ్రీ కె.వి. వెంకటేశ్వరరావు

ఆకాశం మేఘావృతమై వుంది. అవకాశం కూలునని కురుపృష్టి కురిసేలా వుంది. మబ్బుమీద పక్షులు లోడ చేస్తున్నాయి. గ్రామ దానికి దగ్గరకలడంక్కు రేడియోలో ప్రాంతీయ వార్తలు, గుర గుర విన్పిస్తున్నాయి. కొండయ్య నడవడిగా నడుస్తున్నాడు. ర దూ మొదలెట్టింది వాన. కొంచెంపటికి పల్లెంతా ముద్దలా తడిసి పోయింది. కాలిన భూమి మీద వర్షం పడితే వచ్చే సువాసన ఆ ప్రాంతం అంతా వ్యాపించింది.

'జనం కోసం తను బతుకేర్పే లులా మట్టుకుంటే ముసాలు....ఎవరికీ పనులర్థీ.... జనం దొరుకుతాలో దొరకలో?... మాంసిటులో ఎలాగో ఒ పది మందొత్తా వస్తారు. పనొకరోజులో కొలిక్కిరావాలంటే. అన్నా యిలాళ్ళు కల్సి ఒ పాలికమందైనా వుదా. రకరకాల ఆలోచనలు కొండయ్య మదిలో మెదిలాయి. వాన యింకా ఉధృతం అవడంతో కొండయ్య నిట్టూర్చి ఒక యింటి చూరుకింద నిలబడ్డాడు.

దూరంగా ఎక్కడో పిడుగు పడిన ధ్వని. ఆ వచ్చుడుకికి నిద్రలేచిన పసిపిల్ల ఏడుపు మూసి వున్న ఇంటికి తలుపులోంచి విన్పిస్తోంది. ఇంటివాళ్ళు కోళ్ళు ముడుచుకుని ఓ మూలగా కూర్చున్నారు. ఎక్కడినుంచో తాటాకు వాసన కొస్తోంది.

వాన తగ్గుముఖం పట్టేలా లేదు. ఊరోగా కూలికెవరికైనా బస్సుకోవచ్చు అనుకుని కొండయ్య తలగుడ్డ పిండి మళ్ళీ వెళ్ళి వేసుకుని కూలిపేట కేసి నడవ సాగాడు.

ఒక గుడిసె ముందుగా "సుబ్బీ!.....ఒసేయ్ సుబ్బీ! అని పిలిచాడు.

'ఎవరది? అంది సుబ్బి గుడిసెలోనుంచే.

'కొండయ్య మామా? లోపలికొచ్చి కూకో'

కొండయ్య లోపలికొచ్చి పాల్చి పున్న పులక మంచం మీద కూర్చున్నాడు.

ఇంకో పరిస్థితిలోనైతే లోపలి కెళ్ళవాడే కాదు కాని రుప్పటి పరిస్థితి వేరు. మనిషి ముద్దయిపోయాడు. తలగుడ్డ తీసి పిండి తల తుడుచుకున్నాడు.

"ఏమున్నాన్ నువ్ చిరాకు సభినయించాడు కొండయ్య..

"ఏ చేత్తన్నాన్.... రసకారం అన్నాడు మొదటిసారిగా దానిల్ల చూస్తున్న కొండయ్య. దాని శ్రద్ధతని ఏనస్సులో మెచ్చుకోకుండా వు దోకోయాడు. పడుగుట వైపు కొద్ది పెట్టి దేవుడలమారు. అన్నీ చక్కగా సర్దింది సుబ్బి బయట వున్నట్టుండి ఉరిమింది.

ఏ కొండయ్య మామ ఎప్పుడూ రాంది లోలిచ్చివాడే యిలాయాల అంది గూట్లో బొమ్మ పెట్టుకుంటూ. అప్పుడే స్నానం చేసొచ్చుట్టుంది. ఒళ్ళంతా తడితడిగా వెచ్చగా వుంది.

ఏం కూలిలు కావాలేసే.... తూర్పు పొర్యా కలుపు తియ్యాలా.

కూలిలందరూ దెదికిపోనారు....పొయం త్రమ వచ్చి కావాలంటే దొరా ? దొరకద్దూ! అంది చింకోపం లో.

అందుకనే గదే మరి నీ దగ్గిరికొత్తా ఎదార్తా వీడే బారం. బస్ చెప్తే దొరతేవా రాంచదా.... అంట. మర్చిపోకేం..... వెళ్ళా అంటూ వెళ్ళాడు కొండయ్య.

కొండయ్య మాటలకి సుబ్బి ఉబ్బి తబ్బిబ్బ పోయింది.

ఎది పులుపు దాన వచ్చిన కొండయ్య

'నా మతి మరుపు మండ! ఎంతమందో చెప్పాలి అనుకుంటూ మళ్ళీ వెనక్కి తిరిగి గుమ్మంలోకి తొంగిచూసి యేదో చెబుదా. అనుకున్నట్టు కొండయ్య అలాగెళ్ళిపోయాడు. సుబ్బి బోలా కొనితాగాం తీస్తూ తల తుడుచు కుంటూ ఉంది. కోడిగుడ్డు రంగు వెలుగులో గదంతా మెరిసిపోతోంది.

హా అత్తుగ ఎందుకో గుమ్మం వైపు చూసింది సుబ్బి. పట్టబడ్డ దొంగలా పక్కి పుం చూడు కొండయ్య. కిసుక్కున నవ్వింది సుబ్బి.

ఇందాకా చెప్పడం మరిసా! వస్తిండు అంది సంపు తేపు తేగే వచ్చిండు...." అంటూ మళ్ళీ బయల్దేరబోయాడు కొండయ్య.

నే రాదద్దా?....సంపనుంటే న్నావ్" అంది మంగమూతి పేట్టుకుని.

నువ్ రాందే పనేటెట్టు.... నువ్వెట్టాగా పుటాగ.... నే ఎత్తా మరి. వాన వెత్తేలాపుంది" అంటూ నిష్క్రమించాడు వచ్చిన పనైందన్న సంతోషంలో.

ం ం ం

మర్నాడు దగా చేయ్యకుండా కూలిపేట, మా పేటల్లో జనం ఉదయాన్నే పన్లో కొచ్చేశారు. కొండయ్య అన్నం తిని పొలం వైపుదారుకుంది. ఆలోచ బాగా పొద్దుపోనందర్దాకా చేనుకి తడెట్టి యింటి ముఖం పట్టాడు కొండయ్య. చేతిలో పొన్ను కర్ర దురుసుగా కదుల్తోంది. పట్నంలో కొన్న రబ్బరు బూట్లు వెత్తగా, నున్నతంగా నడుస్తూంటే చాల సుఖంగా వున్నాయి. నవ్వుకున్నాడు కొండయ్య.

"తనుకూడా పేపన్నుచేసుత్న్నాడన్నమాట లేపోతే మొన్నటిదాకా నాల్రూపాయల కిర్రు చెప్పులు తొడిగే తను పదిహేనెట్టి రబ్బరు చెప్పులు కొనడమేంటి.... అంతా ఆ పంతులు గారబ్బాయి చేలుంచేదాడు. తను కొనుక్కుంటూ నన్కూడా కొనుక్కో కొనుక్కో" అని పోరాడు. తను కొనేశాడు. అంతే", దారి చూసుకుంటూ నడవడిగా నడుస్తున్నాడు కొండయ్య.

ప్రెసిడెంటు గురవయ్య చేను తోపు దాటుతో ఏ దిదో అలికిడి విన్పించింది. తల తిప్పి చూశాడు కొండయ్య. ఏమీ కన్పించ లేదు. కాని మాటలు మాత్రం సన్నగా విన వస్తున్నాయి.

చెవులు రిక్కించుకొని విన్నాడు.

"ఇంత చిరకాలయ కళ్ళంలో వదిలేసాస్తే ఎట్టా? అసలే వూళ్ళో పార్టీలు జోరుగా వున్నాయి''. ఎవరిదో కంఠం.

కొండయ్య రెండడుగులు వెనక్కేసి బ్రహ్మజెముడు పొదల సందులోంచి పరకా యుంచి చూశాడు. వెంటనే కంపరమెత్తింది. పుట్ట చీకులు కాళ్లకి కుడుతున్నాయి. చేతి కందిన వాటిని కసిదీరా నలిపి పారేశాడు. గురవయ్య పాలేరు రంగడు బల్లమీద పడు కున్నాడు. బల్లమీద ఎవరో స్త్రీ కూర్చుని అతడి మీదికి వంగి ముంగురులను సవ రిస్తోంది. అటుతిరిగి వుండటం వల్ల స్త్రీ ముఖం మాత్రం కన్పించలేదు. కొంచెం అవతలకి జరిగి చూడాలి. తన కళ్ళని తనే నమ్మలేకపోయాడు. "లక్ష్మి!.... వరలక్ష్మి యిక్కడా? ఈ పాలేరు ముండదాపిడగ్గిరా?

కోపం, ఆవేశాలు ఆవరించాయి రంగడితో దాన్ని చూడగానే. కారణం — అంతకుపూర్వం వాడికీ, కొండయ్యకీ వున్న కంపామే. రంగడు పూర్వం నరసయ్య దగ్గిర పాథేరుగా వుండే రోజుల్లో లోపాయికారిగా ఏదో ముట్టజెబుతానని తన పనిచేసిపెట్టమని రంగణ్ణడిగాడు కొండయ్య. అప్పుడు వాడు నలుగురికీ చెప్పి తన పరువు గంగపాలు చేశాడు. అప్పటి నుండి కొండయ్యకీ, రంగడికీ వచ్చుగడ్డి వేస్తే భగ్గుమంటూంది.

"నేనుకూడా నీతో యీడే వుంటా'' అరుస్తోంది అది.

"వద్దు.... నువ్వెక్కడుంటే అమ్మెక్కత్తే యింటో వుండగలదా?.... వెళ్ళిపో.... పడ్డే వారించాడు రంగడు.

"పోను ఎలా బాగుంటుంది మరి. దాని కుటుంబ యిసయాలన్నీ పట్టేశాడు ఎదవ నాయాళ అనుకున్నాడు కొండయ్య కసిగా.

"నువ్వెప్పుడూ అంతే. ప్రతిదానికీ ఏదో అడ్డం పెడుతావు అంటూ అయిష్టంగా లేవబోతున్నదాన్ని చెయ్యిపట్టుకు లాగాడు రంగడు. తన గుండెలమీద పడ్డదాన్ని గట్టిగా కౌగిలించుకుని ముద్దెట్టుకున్నాడు.

"ఊ.... యిలాటి పోటికి లోట్టేదు' అంటూ చిరుకోపం నటించి వుంటారనే అంటూ కొండయ్య తన పనిలోకి వెళ్ళిపోయాడు. ఇంకా బతుకులబేరంది లక్ష్మి.

కొండయ్యకి కర్తవ్యం గుర్తుకొచ్చింది. "ఇదే మంచి తరుణం.... చూస్కో" అంతది మనస్సు. ఏదో నిర్ణయానికొచ్చిన వాడిలా బయల్దేరిన కొండయ్య ఆగిపోయాడు. అదప్పటికే సడుగుట పొంచుండి వస్తున్న సుబ్బన్న తాత బండెక్కేస్తోంది. నీరుగారి పోయాడు. కొండయ్య. ఆ పొయినంత బాధపడ్డాడు. ఈ సంఘటనలో రంగడి పట్ల అతనిలోని కోపం అనూయగా మారి అసహ్యంగా పరిణ మించింది. అతని కుదని మధుపుకు వాడు తనని తేలా అసభ్యపరిచేస్తున్నాడు మరి. మనస్సు మనస్సులో లేని కొండయ్యంబుల్లు చేశాడు. అతని తల నూరు సుత్తులతో కొట్టి నట్లుగా వుంది. కళ్ళు వెర్రులో కడు క్కున్నట్టున్నాయి. భోజనానికి లేవమంటూ వచ్చిన భార్య సనసరంగా తిట్టి పడుకున్నాడు. నిద్రమాత్రం రానని భీష్మించింది.

మొదటి జామున చివరలో కొండయ్య కొక చక్కని ఆలోచన కలిగింది. అది తాగుడు మహాత్మ్యమే కాని అతనిది కాదు.

'వాడు చేసిన ద్రోహం తీరాలంటే వాణ్ణి అంతం చెయ్యి' కసి కదనం.

కొండయ్య పడుకున్న వాడల్లా లేచి కర్ర నీసుకున్నాడు. వేగంగా పొలం వేపు నడవసాగాడు. బ్రుంకులోడ్డు దాటుతో ఏ హైదరాబాదు బస్సు దూసుకుని వెళ్ళింది.

"ఆంటే వచ్చేందున్నదన్నమాట ఇను వేళిపోయాం

దన్నాడు తనలో అనే అరుపుల్తో వెలి గిందాడు. అగ్గి వెలుతురులో కనబడిన కొండయ్య భయంకరమైన ముఖం చూసి కాపోలు చంద్రుడు మబ్బుల్లోకి జారు కున్నాడు. పుంతమ్మట నడుస్తున్నాడు కొండయ్య కన్ను పొడుచుకున్నా కానరాని చీకటి కీచురాళ్ల విరీకమైన ధ్వని వర రలా పాడిన ఆలికిడి దూరంగా ఎక్కడో చెరుకపి తుక్కు తగులేసిన అంటేం. కాని యింకేవీ గమనించట్లేదు కొండయ్య ఆలో చిస్తున్నాడు.

"ఒకరికోసం మంలోకరి ప్రాణాలను తీయడం న్యాయమా? ఘోషించింది ఆత్మ

"ఆ నలిసినా పాపం లేదు అదేవెర్రి చూసుకుని అంత విడిపిసడుతో దో వాట్టి సపాదేస్తేపోలా? సరిదెట్టుకున్నాడుమ్మె కంలో వున్న కొండయ్య.

పొలం సమీపించాడు. మిరపకాయ గుట్ట మీద తుక్కు ఎత్తుగా కుప్పిస్తోంది. బల్లల మీద అటూయిటూ దోర్లుతున్నాడు రంగడు. వెనకనుంచి వెళ్ళి తెక్కుపెట్టడానికి వీల్లేనంత వేగంగా బాదాడు రంగణ్ణి.

'అబ్బా అంటూ గావు కేకపెట్టి స్పృహ కోల్పోయాడు రంగడు. ఆ కేకకి దూరంలో వున్న మకాలలోనివారు. నవ్వేలోపుగా కొట్లకి బుద్ధిచెప్పి యిల్లు చేరాడు కొండయ్య.

అనుకున్న పని పూర్తయినా కొండయ్యకి గాబరాగానే వుంది. ఆతనికీవుడు మత్తు పూర్తిగా దిగిపోయింది. "రంగణ్ణేమవుతాడు? చచ్చిపోతే అమ్మో యిలకేళ్లా వుందా? పోలీసు కుక్కలు తనని పట్టేస్తవా? ఇంట్లో కాలు నిలవలేదు.

రంగణ్ణి రాత్రికి రాత్రే పొలంలో నుంచి పట్నాలోకి తీసుకొచ్చారు పంచి వైద్యుడు తన వల్ల కాదన్నాడు. చాలా రక్తం నష్టమైంది ప్రియుడి. స్థితిని తెలిసికొని వరలక్ష్మి యెలా యేడుస్తుందో చూసి కనీదీరా నవ్వు కున్నాడు కొండయ్య. అడ్డి, అసలు పొయగుడు పోయినంతయిందిగా గుండెలు బాదుకోవడం చూసి ఆశ్చర్యపోయాడు. ఒక ముసలోడు వరలక్ష్మి తల నిమురుతూ భారంగా కళ్లు తుడుచుకుంటున్నాడు. బహుశా అతను వాళ్ల తండ్రి కాబోలు పక్కింటి ఆసామితో అత నన్నమాటలు కొండయ్యని కలవర పెట్టాయి.

"బాబు బాబూ, రంగడ్డు మా అల్లుడే. మా యియ్యపురాలు డబ్బు గురించి పీటల మీద పెళ్లి చెడగొట్టింది. ఎంత బతిమాల్తా యిన్పించుకోలేదు. డబ్బు తెచ్చేవరకు పిల్లని పంపద్దని వెళ్లిపోనాది. ఈ రెండేళ్ళ నుంచి రెక్కల ముక్కలు చేస్కుని డబ్బు కూడబెట్టి వెలోజాల క్రితమే పంపాను. ఇంతలోనే యిలా అవుతుందని అనుకోలేదు" కళ్ళు తుడుచుకుంటూ చెప్పాడు. పట్టుపక్కల వాళ్ళు అతన్ని ఓదారుస్తున్నారు.

భారంగా సిట్టూర్చాడు కొండయ్య. అప్పటి కప్పుడే రంగణ్ణి పట్టం తీసుకెళ్లారు.

"అయితే.... వరలక్ష్మి రంగడి పెళ్ళామా!

అస్పష్టంగా గొణుక్కున్నాడు.

"అనేంత పిడుగుపడ్డాడు. అన్యోన్యంగా ఉన్న జంటని విడదీయాలని ప్రయత్నించడం తప్పుకాదూ! అంతా ఆ పోరా చేసింది. ఆలోచే గనక తను తాగకుండా వుంటే యింత దూరం లోనికి ఒడిగట్టేవాడుకాదు . ఆ ప్రయత్నంగానే యిదివరకు విన్న వాళ్ళిక్కి కథ అంతా తప్పిన కొండయ్యకి లీలగా గుర్తుకొచ్చింది.

"అను చేసిన పనికి ప్రాయశ్చిత్తం చేయాలి? కొండయ్య మనస్సు మథనపడసాగింది. అక్కడ ఉండలేకపోయాడు. వెంటనే బయలు దేరాడు.

పెద్దాసుపత్రిలో రంగణ్ణి బల్లమీద పడుకోబెట్టారు. తోపుడు బండితో తోపలికి లోనికి వెళ్ళారు. బయట లక్ష్మి ఆమె తండ్రి, మరి కొందరు ఆదుర్దాగా తిరుగు తున్నారిటూ అటూ. వది నిముషాలకి డాక్టరు రుపతలకి కొచ్చాడు. ఆతరూ ఆతుర్పు చుట్టుముట్టారు. డాక్టరు రక్తం ఎక్కువ నష్టమైందని చెప్పి రక్తం యిచ్చేవాళ్ళు న్నారా? అని అడిగాడు. వరలక్ష్మి తన రక్తం తీసుకోమని డాక్టర్ని ప్రాధేయపడుతోంది. ఆమె శరీరతత్వం వేరు అని చెప్పి వారించాడు. ఆమె కళ్ళలో భర్త వెళ్లాక్షి వా రక్షించుకోవా లనే తపన స్ఫుటంగా కన్పిస్తూంది. కాని వరలక్ష్మి ఉట్టి మనిషి కాకపోవడంవల్ల ఆమె రక్తం తీయడానికి కుదరదన్నారు. మళ్ళీ లోనికి వెళ్ళిన డాక్టరు ఒక గంటకు యింవతలి కొచ్చాడు. ముఖానికి వట్టిన స్వేదాన్ని నుదుట పూన తుడుచుకుంటూ యింవతలి కొచ్చాడు. నిట్టూర్చుతూ. అందరూ రంగడి స్థితిని గూర్చి ఆందోళనగా అడిగారు. వరలక్ష్మిని చూసి అన్నాడాయన. 'నువ్వదృష్టవంతురాలి వమ్మా రంగడి కింకే భయమూ లేదు అన్నాడు యింజీ చెల్లో కూర్చుంటూ. వరలక్ష్మికి ఆనందానికి హద్దుల్లేవు.

వెంటనే వరలక్ష్మి తండ్రి డాక్టరుగారికి నమస్కరిస్తూ 'అంతా మీ చేతి నలవ బాబూ మా అల్లుడు డక్కాడు మీ వేలు యిలా జన్మలో మర్చిపోం బాబూ. ఇంకా ఆనందంలో ఏదో అంటున్న అతన్ని వారించాడు డాక్టర్.

"ఇందులో నేను చేసిన దేం లేదు. ఎవరో ఒక ధర్మాత్ముడు నమయానికి అదుకుని రక్తదానం చేశాడు. మీరు కృతజ్ఞత చెప్ప వలసినది అతనికే అన్నాడు డాక్టరు.

'ఎవరు బాబూ ధర్మాత్ముడు' అన్నాడు వరలక్ష్మి తండ్రి, పరిసరాలు చూస్తూ అందరూ ఆ వ్యక్తికోసం ఆత్రుతగా చూడ సాగారు వరలక్ష్మితోసహా.

వారిని చూసి 'అనవసరం బయటపెట్ట వద్దని కోరుతతను. అతనిన్ను కీక్కడ లేదు అన్నాడు డాక్టర్

అక్కడి వాళ్ళందరూ ఆశ్చర్య పడ్డారు. అంత కాలపిసిన వాళ్ళెవరూ కన్పించలేదు వాళ్ళు స్మృతి పథంలో. కాని మనస్సులోనే అందరూ ఆ వ్యక్తికి కృతజ్ఞత లర్పించారు.

ఇది జరిగిన వారంలోజులకు రంగణ్ణి విడుదల చేశారు. వరలక్ష్మి ఆనందానికి అవధులు లేవు. ఒకనాటి సాయంకాలం పట్నంనుండి బండిలో పల్లెకి వచ్చారిద్దరూ. అప్పుడే పొలంనుండి కొండయ్యకి వరలక్ష్మి, రంగడూ బండి దిగుతూ కన్పించారు. కొండయ్య తృప్తిగా నిట్టూర్చాడు. అతని మనస్సంతా ఆనందంతో నిండిపోయింది.

ప్రమోదకరంగా అవరిగా నుకుంటున్న అరిద్ర కాలాన్ని జేదిస్తూ అప్పుడే పూర్తి కెళ్ళు

ఉత్తరాల ఉదంతం

శ్రీ కొడిమెల శ్రీరామమూర్తి

మనం రోజూ పోస్టుమాన్ కోసం ఎదురు చూడడం—పోస్టులో వచ్చిన ఉత్తరాలను చూసి ఆనందించడం నేర్చుకుంటూ ఉంటాం. ఈ పోస్టు అనేది ఎలా ఏర్పడిందో గమనిద్దాం.

పూర్వం వార్తాహరులు ఉత్తరాలను వ్రాసిన వారి వద్ద నుండి—అందుకునే వారి వద్దకు చేరుకునివెళ్లేవారు—మైళ్ళకొద్దీ దూరం! దరినిలా ఉత్తరాలను ఒకరు కొంత దూరం తీసుకువెళ్తే, వారి వద్ద నుండి అందుకుని మరి ఒకరు కొంత దూరం తీసుకువెళ్లేవారు. అందువల్ల ఉత్తరాలను చేర వేసే వారికి శ్రమ తగ్గేది. లాటిన్ భాషలోని 'పోసిటస్' అనే పదంలో నుండి 'పోస్టు' అనే పదం ఉద్భవించింది. పోస్టుకు సంబంధించిన అసంఖ్యాక నైన కథలెన్నో బైబుల్‌లో ఉన్నాయి. మన పురాణ గ్రంథాలలో కూడా ఈ పోస్టుకు స్థానం ఉంది! రుక్మిణీదేవి, శ్రీకృష్ణ పరమాత్మునికి తన ప్రేమ సందేశాన్ని ఒక బ్రాహ్మణుని ద్వారా పంపిన ఉదంతం మనకు తెలిసినదే! మహాకవి కాళిదాసు తన మహత్తర కావ్యమైన 'మేఘ సందేశం'లో ప్రేమ సందేశాలను మేఘాల ద్వారా పంపాడు. వైష్ణవోత్తముడు, ప్రసిద్ధ వేదాంతి అయిన శ్రీ వేదాంత దేశికుల వారు తమ 'హంస సందేశం' కావ్యంలో హంస ద్వారా సందేశాన్ని పంపారు.

16వ శతాబ్దంలో అక్బరు చక్రవర్తి యొక్క వార్తాహరులు 24 గంటల్లోనూ ఎక్కడ నుండి తొంబై మైళ్ల వరకూ ప్రయాణం చేసి వార్తలను అందిస్తూ ఉండే వారు. అక్బరు పాయాంలో ఈ వార్తల చేరవేత అనునిత్యం జరుగుతూ ఉండేది. రోమన్ సామ్రాజ్యంలో బానిసలతో ఉత్తరాలను పంపేవారు. పొరుగు, ఆ బానిసలు శత్రు రాజ్యాలను దాటవలసి వచ్చే టప్పుడు శత్రువులు వాళ్లను నిర్దాక్షిణ్యంగా చంపేవారు. ఆ బానిసలు ప్రతిరోజూ ఉత్తరాలను అరచే చెళ్లకు మించిన దూరంకు చేరవేసేవారు ఈ పద్ధతికి ముందు సందేశాలను కొన్ని సంకేతాల ద్వారానూ, కొన్ని సంకేతాలను మార్చిన వస్తువులద్వారాను పంపుతూ ఉండేవారు! ఆ రోజుల్లో ఒక మనిషికి ప్రత్యేకంగా సందేశం పంపడమనే పద్ధతి లేదు! మొత్తం గ్రామానికి పంపబడిన అతి ముఖ్యమైన విషయాలను మాత్రమే ఆ రోజుల్లో వార్తలుగా పంపే వారు! ఆపాదికాలంలో, యుద్ధానికి సంకేతంగా ఆకాశంలోకి బాణాలను వదిలేవారు. శాంతికి సంకేతంగా కొమ్ము బూరాలను వూదే వారు. గ్రామంలోకి ఎవరైనా ఆగంతకులు ప్రవేశించి నప్పుడు పొగ ద్వారా తెలుపుకునే వారు. ఆ రోజుల్లో మనిషి తన సందేశాలను పక్షి పక్ష్యాదుల ద్వారా కూడా పంపుతూ ఉండే వారు. ఆ సందేశాలను అందించడంలో పావురాళ్లు ప్రముఖ పాత్ర వహించాయి! అనాటి నుంచి ఈనాటి వరకు కూడా పావురాళ్లు వార్తలను తీసుకువెళ్తూనే ఉన్నాయి! క్రీస్తు శకానికి ముందు గానే, చైనీయులు ఈ పావురాయి టపాను ప్రవేశ పెట్టారు! 8వ శతాబ్దంలో అరబ్బులు పావురాళ్లతో టపాను పంపడాన్ని అద్భుతంగా నిర్వహించేవారు!

కొంత కాలానికి గుర్రాల ద్వారా ఈ పోస్టును పంపేవారు. ఈ పద్ధతిని కూడా మొదట ప్రవేశ పెట్టినది చైనావారే! పర్షియా దేశంలో కూడా గుర్రాల ద్వారా టపాను పంపే పద్ధతి అమలులో ఉండేది! "హోరున వర్షం కురుస్తున్నా, విపరీతంగా మంచుకురుస్తున్నా, సూర్యుడు నిప్పులు చెరుగుతున్నా, అర్ధరాత్రి చిక్కటి చీకటి వలదిశలా వ్యాపించినా గుర్రాల ద్వారా టపా సాగుతూనే ఉండేది!" ఈ వాక్యాలు ఇప్పటికీ న్యూయార్కులోని పోస్టు ఆఫీసులో అందబడ్డాయి! పూర్వకాలంలో టపాలో కళ్యాణ్ని రాజులు మాత్రమే పంపేవారు! ప్రజలకు టపా అందుబాటులో ఉండేది కాదు. ఈ టపా పద్ధతిని ప్రజల్లో ఎవరైనా ప్రవేశ పెట్టడానికి ప్రయత్నించినా, రాజు వాళ్లను అనుమతించేవాడు. అయితే, క్రమేపీ ఈ టపాను పంపడానికి కొన్నివ్యాపార సంస్థలు వెలసాయి. ఈ సంస్థల ద్వారా ముఖ్యంగా వ్యాపారాలకు సంబంధించిన విషయాలను టపాగా పంపుతూ ఉండేవారు. వార్తాహరుల ద్వారా, ఈ రోజుల్లో ఉన్న పోస్టల్ చార్జీ కన్నా ఆ రోజుల్లో పోస్టల్ చార్జీ వెయ్యిరెట్లు ఎక్కువగా ఉండేది! చార్జీని టపా అందుకున్నవారి వద్ద నుంచి వసూలు చేసేవారు! 18వ శతాబ్దంలో 30 మైళ్ల దూరానికి మైళ్లవలిసినంతపాకు రీసెంట్లనువసూలు చేసే వారు! బ్రిటన్‌లో ఒక లాగితం మీద వ్రాసిన ఉత్తరాన్ని లండన్ నగరం నుండి ఎడిన్ బర్గ్‌కు జేరవేయ్య డానికి 17 పెన్నీల చార్జీ అయ్యేది. వంతెనలను దాటవలసి వచ్చి నప్పుడు అదనపు చార్జీని తీసుకునేవారు. 19వ శతాబ్దం వరకూ— టపాకాయను, టపాను జేరవేయ్యవలసిన దూరాన్ని బట్టే, టపాలో ఉపయోగించబడ్డ కాగితాలసంఖ్యను బట్టి వసూలు చేసేవారు! రోలాండ్ హిల్ అనే మహానుభావుడు ఈ టపా పద్ధతిలో విప్లవాత్మకమైన —అందరికీ అనుకూలమైన పద్ధతిని ప్రవేశ పెట్టాడు! ఆయన ప్రవేశ పెట్టిన పద్ధతులు ఇవి:

(1) ఒక జేశరి సరిహద్దులకు లోపల ఎంత దూరానికి టపాను పంపినా, ఆ టపాకు వసూలు చేసే చార్జీ ఒక్కటి గానే ఉండాలి.

(2) టపాకు నిదించే రుసుము—ఆ టపా యొక్క బరువును బట్టిగానీ, టపాలో విని యోగించిన కాగితాల సంఖ్యను బట్టి గాదు.

(3) ఉత్తరాలకు కనీస బరువుకు చార్జీ ఒకపెన్నీ.

(4) ప్రతి ఉత్తరానికీ ముందుగానే ధర చెల్లించాలి.

ఆ రోజుల్లో ఉత్తరాలు దళసరిగా ఉండే కాగితాల మీద వ్రాసేవారు. ఆ కాగితాలను అనేక మడతలుగా నుడిచేవారు. దాన్ని అంద మైన సీల్కు దారంతో చుట్టేవారు. ఆ దారానికి వేసిన ముద్రేని మైనంతో సీలు వేసేవారు. 2వ శతాబ్దంలో చైనావారు కాగితాన్ని తయారు చేశారు. 8వ శతాబ్దంలో, కొందరు చైనా వారిని అరబ్బులు కైదీలుగా పట్టుకున్నారు. ఆ చైనీయుల ద్వారా అరబ్బులు కాగితాన్ని తయారుచెయ్యడం తెలుసుకున్నారు. పదకొండు, పన్నెండు శతాబ్దాలు వచ్చేనాటికి జర్మనీలో—కాగితం తయారు చేసే పద్ధతి తెలియింది. కొత్తగా పద్ధతి క్రమేపీ అన్ని దేశాలకూ వ్యాపించింది. పోస్టు ఆఫీసులు పోస్టు మాస్టర్లు ఎక్కడికక్కడ ఏర్పాటు కాబడ్డారు. బరోపాలోని, అమెరికాలోని పోస్టు మాస్టర్లే మొట్ట మొదటి పత్రికల సంపాదకులు! వార్తలు, వింతలు—విశేషాలు వార్తాహరుల ద్వారా మొట్ట మొదట అందుకునేది ఈ పోస్టు మాస్టర్లే!

ఆ పోస్టు మాస్టర్లే పత్రికల యజమానులు కూడ. తమకు వార్తలు అందగానే ఆయా పత్రికల సంపాదకులు ఆయావార్తలను కాగితాలమీద వ్రాసి, ఆసక్తిగల వారందరికీ వుచితంగా యిచ్చేవారు. పోస్టుకు, వార్తలకు ఉన్న సంబంధం నేటికి మనం చూస్తూనేఉన్నాం. కొన్ని ప్రపంచ ప్రఖ్యాత పత్రికలలో యీ పోస్టు అనే పదం ముడిపడి వుండడం మనకు తెలిసినదే. "పాటర్ డే యూనివర్సింగ్ పోస్ట్.', "వాషింగ్టన్ పోస్ట్", "ది డయిలీ పోస్ట్ —వంటి పత్రికలు అటువంటివే.

18వ శతాబ్దం వరకూ ఉత్తరాలపై ఉండే 'ఎడ్రెస్' లు ఒక సమస్యగా ఉండేవి! అప్పట్లో అనేక నీధులకు పేర్లు ఉండేవికావు! ఇంటి తలుపులకు నెంబర్లు ఉండేవికావు! అందువల్ల వచ్చిన ఉత్తరాలను అందజెయ్యడమనేది పోస్ట్‌మాన్‌లకు విషమ సమస్యగా ఉండేది! ఆ రోజుల్లో ఉత్తరాలపై 'ఎడ్రెస్' లను ఎలా వ్రాసేవారో చూడండి:

"వా సోదరి జాన్‌కు. కాసన్ గేటు దాటిన తర్వాత వచ్చే మలుపులో. ఎడిన్‌బర్గ్. ఆమెకు ఒక కుర్రకాలు ఉంటుంది."

"నా సోదరుడు టామ్ బర్మింగ్‌కి—లేక నా సోదరి బ్రిడ్ జెన్‌కు. వాళ్లు స్ట్రీట్ ఇంట్లో ఉంటున్నారు. బర్లాండ్. ఆ ఎడ్రెస్‌లో వాళ్లు దొరక్కపోతే, బర్లాండ్‌లోని ఎవరైనా పెద్ద మనిషికి ఇచ్చి ఆ ఎడ్రెస్‌లో వాళ్లు కనిపించి నప్పుడు ఇవ్వమని చెప్పవలెను."

నేమ్మటి అనేక దేశాలలో ఆయా ప్రభుత్వాలు వీధులకు పేర్లు, ఇంటి తలుపులకు నెంబర్లు వేయించడంతో, 'ఎడ్రెస్' సమస్య తీరింది. 19వ శతాబ్దంలో రోలాండ్ హిల్ పోస్టల్ పద్ధతిని ఉన్నతమైన పద్ధతుల ద్వారా అద్భుతంగా మార్చి వేశారు! మొదటిపోస్టు స్టాంపు అమగ్గిన ఘనత రోలాండ్ హిల్‌కే దక్కింది. 1919 వ సంవత్సరంలో మొట్ట మొదటి సారిగా ఎయిర్ మెయిల్ ప్రవేశ పెట్ట బడింది. ఎయిర్ మెయిల్ లేక ముందు లండన్ మరిచి బొంబాయికి ఒక ఉత్తరం చేరడానికి నాలుగు సంవత్సరాలు పట్టేది! అదే ఉత్తరం ఇప్పుడు ఎయిర్ మెయిల్ ద్వారా ఒకవారం రోజుల్లో జేరుతుంది!

(ఆంగ్ల రచన ఆధారంగా)

స్వీకారం

వెలుగు-నీడ

పుటలు: 224 వెల రూ. 6—75 రచయిత్రి: గోవిందరాజు సీతాదేవి, ప్రచురణ: ప్రజా ప్రచురణలు, ఏలూరు

తుంగభద్ర

పుటలు 262 వెల రు 6—50, రచయిత్రి: గోవిందరాజు సీతాదేవి, ప్రచురణ ప్రజా ప్రచురణలు, ఏలూరు

లలిత

పుటలు: 180, వెల: రు. 4, రచయిత్రి వై. జయలక్ష్మి, ప్రచురణ: దేశిబుక్ డిస్ట్రిబ్యూటర్స్, విజయవాడ

మూడు నెలలు దాటిన పాపలకు అమూల్ వారి నుంచి ఒక ముఖ్య ఆహారం

బాలఅమూల్

పాపల మొదటి ఘన ఆహారం

సులువుగా జీర్ణం అగు అధిక ప్రొటీన్‌తో

మెదడు మరియు శరీరముల సంపూర్ణమైన పెరుగుదల కోసం

మూడు నెలలు దాటినప్పటి నుండి, మీ పాపకు పాలతోబాటు మీరు ఇతర ఆహారాలు ఇస్తూ ఉండి యుండవచ్చును. అన్నము, అరటిపండు వంటి మామూలు ఆహారాలు మీ పాపకు తగిన ప్రొటీన్ సమకూర్చవు. మొదటి రెండు సంవత్సరాలలో తగినంత ప్రొటీన్ మెదడు మరియు శరీరముల పెరుగుదల పక్షమంగా కలిగిస్తుంది. బాలఅమూల్ పాలు, వెజిటబుల్ ప్రొటీన్లు మరియు విటమిన్లు, ఖనిజములు బాలా గల ఉత్తమ సంతులిత ఆహారం. సమతుల్య ఆహారాలలో బాలఅమూల్ అత్యధికమైన గుణకారక నిష్పత్తి కలిగియున్నది. దానిని పాలతో ముద్దగా చేయండి. రుచి కోసం పంచదార కలపండి, చెంబాతో పెట్టండి!

సెంట్రల్ ఫుడ్ టెక్నాలజీ రిసర్చ్ ఇన్స్టిట్యూట్ వారి సహకారంతో గుర్తించిన సహాయంతో, బాలఅమూల్ అమూల్ వారు జరిపిన సంవత్సరాల తరబడి పరిశోధన ఫలితం. బాలఅమూల్‌తో పెల్లారా వద్ద డాక్టర్లచే పాపల ఆహార పరీక్షలలో ఆత్యుత్తమ ఫలితాలు లభించాయి. బాలఅమూల్‌తో మీ పాపకు పెరుగుదలను గమనించండి.


ఉచితం బాలఅమూల్‌ను గూర్చిన సమగ్ర వివరణాత్మకమైన ఉచిత పత్రం కోసం వ్రాయండి—కైయిరా డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్ రాంపార్క్ హౌస్ రాంపార్క్ లో బాంబాయి!
B